# ఈ సంవత్సరములో దేవుడు నీనుండి ఏమి కోరుచున్నాడు

మనుష్యుడా, యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది; న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు, దీనమనస్సుకలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు. మీకా 6:8

## 1. న్యాయముగా నడచుకోవాలని

- దేవుడు న్యాయవంతుడు గనుక ఆయన పిల్లలమైన మనము ఈ లోకములో న్యాయముగా ప్రవర్తిస్తూ జీవించాలి. కీర్తన 50:6; 68:5
- ప్రతి ఒక్కరూ క్రీస్తు న్యాయ పీఠము యెదుట నిలబడక తప్పదు. అక్కడ మన క్రియలను బట్టి ప్రతిఫలం దొరుకుతుంది. రోమా 14:10

## 2. కనికరమును ప్రేమించాలని

- కనికరమును ప్రేమించుట అనగా ఇతరులపట్ల దయా గుణమును కలిగియుండుట లేదా కరుణ చూపుట. లూకా 6:35
- కనికరమును ప్రేమించుట అనగా శత్రువులను ప్రేమించుట మరియు ఇతరులను ప్రేమించుట. మత్త 12:31; లేవి 19:18; 34

## 3. దీనమనస్సు కలిగి ప్రవర్తించాలని

- సృష్టికర్తయైన దేవుడే మనల్ని రక్షించుటకు దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొని సిలువ మరణం పొందెను. ఫిలి 2:5-8
- దీనమనస్సు గలవారికి దేవుడు కృపను మాత్రమేకాక వారిదగ్గర దేవుడు నివసిస్తాడు. యెష 57:15; యాకో4:6.

## 4. ఇకనైనా మారుమనస్సు పొందాలని

- ప్రభురాకడ సమీపమై యున్నది. గనుక దేవుడు యిచ్చిన సమయమును వ్యర్థముగా గడపకుండా మారుమనస్సు పొందుము. ప్రక2:16, 2:21; మత్త 3:2.

సంవత్సరములో దేవుడు నీనుండి కోరుకొనునట్లు నీవు జీవిస్తే నీవు కోరుకున్నవన్నీ దేవుడు ఈ సంవత్సరములో నెరవేర్చును.